సీపీఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - మధురవాడ: సీపీఐ మధురవాడ ఏరియా సమితి ఆధ్వర్యంలో సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను మధురవాడలో ఘనంగా నిర్వహించారు. మధురవాడ ఏరియా శివశక్తి నగర్‌లో పార్టీ జెండాను సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కేశవయ్య ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి వాంద్రాశి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల కోసం, కార్మిక, కర్షక, కష్టజీవుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. ఈనెల 26వ తేదీ వరకు అన్ని ఏరియా శాఖల్లో పార్టీ జెండాలు ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధురవాడ సీపీఐ నాయకులు ఎంఏ బేగం, ఫాతిమా, మొదలవలస సత్య నారాయణ, అజర్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరిస్తాం

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలోని అంగన్వాడీ అక్క చెల్లెమ్మల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, మూడు నెలల సమయంలో అన్నింటికీ పరిష్కారం చూపిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఇటీవల మంత్రుల బృందం, అధికారులతో జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన అన్ని అంశాలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వీటిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని అన్నారు. ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సేవా ముగింపునకు ఇచ్చే ప్రయోజన మొత్తాన్ని రూ.50,000 నుంచి 1,00,000 వరకు అంగన్వాడీ కార్యకర్తకు, అంగన్వాడీ హెల్పర్కు రూ.20 వేల నుంచి 40 వేల వరకు పెంచనున్నట్లు, అంగన్వాడీ సహాయకులను వర్కర్లుగా పదోన్నతి కల్పించుటకు ప్రస్తుతం ఉన్న 45 సం.ఎల వయస్సును 50 సంవత్సరాలకు పెంపుపై అధ్యయనం చేస్తున్నట్టు తెలిపారు. వీటితో పాటు చర్చల్లో వచ్చిన అన్ని అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, అక్క చెల్లెమ్మలు వెంటనే విధుల్లో చేరి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులకు గురవ్వకుండా వారి సేవలను అందించాలని విజ్ఞప్తి చేశారు.

పెట్రోల్ బంకు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలంలోని ఏ.కోడూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకుకు గురువారం డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు భూమి పూజ చేశారు. డీసీసీబీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పీఏసీఎస్‌లు రైతులకు సంపూర్ణ సహకారాలు అందిస్తూ మరోపక్క వాణిజ్య సంఘాలుగా ఎదగాలన్నారు. జిల్లాలో అనేక పీఏసీఎస్‌లు నష్టాల బాటలో ఉన్నాయని వాటిని అధిగమించడానికి సూపర్ మార్కెట్లు పెట్రోల్ బంకులు తదితర వ్యాపారాలు నిర్వహించి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. అంతకుముందు ఉపాధి హామీ నిధులు రూ.14.40 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, డిసిసిబి డైరెక్టర్ చల్లా సత్యనారాయణ మూర్తి, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పీటీసీ ఈర్లే అనురాధ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసమే సీఎం జగన్ పర్యటన

విశాలాంధ్ర - అరకులోయ: రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా చింతపల్లి పర్యటనకు ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టును ఏర్పాటు కోసమే వచ్చారని, బై జూస్ టాబ్ కంపెనీ ప్రచారానికి వచ్చినట్లు ఉందని ఆదివాసీ గిరిజన సమస్యలు ప్రస్తావించక పోవడం విచారకరమని ఆదివాసి గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర చెప్పారు. మండలంలోని గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకుడు అప్పల నరస, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, అనంతగిరి మండల జెడ్పీటీసీ గంగరాజు, పలు గిరిజన సంఘ నాయకులను పోలీసులు గృహ నిర్బం ధంలో ఉంచడాన్ని ఖండిస్తున్నామన్నారు. జీవో 3 నెంబర్ చట్టబద్ధత కల్పిస్తామని ఊసే లేదని, స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కొర్ర మగ్గన్న, బి.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితోనే జీవనోపాధి

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నైపుణ్యాభివృద్ధితోనే జీవనోపాధి పొందవచ్చని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం ఆమె వీఎమ్మార్డీఏ చిల్డ్రన్ థియేటర్లో సీడాప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు గాదె శ్రీధర్ రెడ్డి, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, స్టేట్ యూత్ యూనియన్ ప్రెసిడెంట్ కె.రాజీవ్ గాంధీలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు జీవనోపాధి కొరకు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ ట్రెనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు ఉన్న పేద కుటుంబ యువతీ యువకులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

రూ.32 కోట్లతో పెంటకోటలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెంటకోట గ్రామంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.32 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు తెలిపారు. పెంటకోట గ్రామంలో వై ఏపి నీడ్స్ టు జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్యక్రమంలో చిక్కాల రామారావు మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలు సంబంధం లేకుండా అర్హత ప్రామాణికంగా పథకాలు నేరుగా మహిళల ఖాతాల్లోకి అంది స్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, జడ్పిటిసి లంక సూర్య నారాయణ, ఇసరపు తాతారావు, పన్నీరు పాపారావు, కోడా కోటేశ్వరరావు, పల్యాల లచ్చబాబు, దేవవరపు రాజేష్ ఖన్నా, బి.శ్రీదేవి, వంగలపూడి రామారావు, గెద్దమూరి శ్రీనివాసరావు, దేవవరపు వెంకటేశ్వరరావు, పి.సీతా రత్నం, ఎజ్జల సత్యనారాయణ, చేపల దేవుడు, చిక్కాల సూర్య నారాయణ, రామాల శ్రీను, లోవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వసిద్ధి పీహెచ్‌సీ సిబ్బందిపై విచారణ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విచారణ చేశారు. అనకాపల్లి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఎల్‌డిసి శ్రీనివాసు, ఎంపీహెచ్‌ఓ నాగేశ్వరరావులను జిల్లా అడిషనల్ డీఎం అండ్ హెచ్‌ఓ ఎం.ఎస్.వి. బాలాజీ, డిపిఎంఓ డాక్టర్ లాసీ విచారణ చేశారు. గతంలో ఎల్‌డీసీ శ్రీనివాసుపై స్థానిక ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇదే సమయంలో సర్పంచులు రావి రమణబాబు, కురందాసు గణేష్, మాజీ సర్పంచులు వడమట సతీష్, తుమ్మపాల నాగేశ్వరరావు తదితరులు విచారణ అధికారి బాలాజీని కలిసి ఎల్‌డీసీ వ్యవహార శైలి సక్రమంగా లేదని తక్షణం ఈ ఆరోగ్య కేంద్రం నుండి ఆయన బదిలీ చేయాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి వసంతి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలం కొండిభ పంచాయతీ కపాటివలస గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజీ నిర్మాణం కోసం సర్పంచ్ పంచడి పున్నమ్మ అధ్యక్షతన శంకుస్థాపన జరిగింది. జెడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ కొండిభ పంచాయతీ కపాటివలస గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 2 లక్షల నిధులతో సిసి డ్రైనేజీ నిర్మాణం చేయడం కోసం జిల్లా పరిషత్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కొండిభ పంచాయతీ కపాటివలస, బల్యగుడ పరిధిలో సుమారుగా 8 గ్రామాలు ఉన్నాయని రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, టోకూరు మాజీ సర్పంచ్ సార దొన్ను, అనంతగిరి సీపీఎం మండల కార్యదర్శి సోమెల నాగులు, సరాజీ సురేష్, టీడీపీ నాయకులు కిల్లో రాజు, జన్ని చిరంజీవి, పంచాడి అప్పన్న, మజ్జి అప్పలరాజు, గ్రామ కమిటీ యు వత జని సింహాద్రి, మిర్యాల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా సంస్కరణలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. రైల్వే న్యూ కాలనీ పరిధిలోని కె.ఎన్.ఎం.(కమలా నెహ్రూ) బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు, ఆధునిక విషయాలను తెలుసు కునేందుకు ట్యాబ్‌లు దోహదపడతాయన్నారు. రెండో విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎనిమిదో తరగతి చదువుతున్న 10,562 మందికి ట్యాబ్లు వచ్చాయన్నారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, ఎస్.ఎస్.ఎ. ఏపీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిందాల్ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల అత్యవసర సమావేశం జరిగింది. జిందాల్ ఒప్పందాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఎంఓయూకు సానుకూలంగా ఉన్నందున వారి సహకారాన్ని తీసుకోవాలని, ఈ అంశాలపై యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల పక్ష కార్మిక సంఘాల నేతలు జి.గణపతి రెడ్డి, వై.మస్తానప్ప, కొమ్మినేని శ్రీనివాసరావు, పి.పెంటారావు, కె.పరంధామయ్య, టి.జగదీష్, కరణం సత్యారావు, ఎం.మహాలక్ష్మి నాయుడు, కె.శ్రీనివాస్ నాయుడు, డి.వి.రమణ, సిహెచ్.రామారావు, బి.డేవిడ్, ఎం.పైడి కొండలరావు, కె.సురేష్ కుమార్, వి.రామ కుమార్, ఎం.రామస్వామి పాల్గొన్నారు.

పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - చింతపల్లి: పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యా అవకాశాలు కల్పించి మెరుగైన విద్యను అందించి దేశానికే దిక్సూచిగా ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తపన పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి పర్యటనకు వచ్చిన ఆయన నిరుపేద విద్యార్థుల సమక్షంలో తన 51వ పుట్టిన వేడుకలను ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పేదింటి విద్యార్థులని గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజులపాటు ఈ ట్యాబుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వతరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా చింతపల్లిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు కొండంత అండ అడవి బిడ్డలన్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి గాంధీ బొమ్మ సెంటర్లలో వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ప్రగడ వేణు బాబు ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గాజువాక వైసీపీ ఇన్‌చార్జ్ ఉరుకూటి చందు, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు మార్పు శేషు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీను, బోండా గోవిందరాజులు, ఆనంద్ పాల్గొన్నారు.

పాయకరావుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాయకరావుపే టలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలో వైయ స్సార్ విగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాండురంగ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెడ్పీటీసీ లంక సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, కొంతం నరేష్, పన్నీరు పాపారావు, చోడిపిల్లి శ్రీనివాసరావు, దేవవరపు రాజేష్ ఖన్నా, పిరమళ్ళ సత్యనారాయణ, బి.శ్రీదేవి, వంగలపూడి రామారావు, గెద్దమూరి శ్రీనివాసరావు, నీలాపు బాలకృష్ణారెడ్డి, దేవవరపు వెంకటేశ్వరరావు, పి.సీతారత్నం, ఎజ్జల సత్యనారాయణ, పల్లెల వెంకట్, గుజ్జు గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

అచ్యుతాపురం: సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార వర్మ (తేజ) ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు మంచి చేస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం పరిధి 7 వార్డుల్లో జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలోని ఏఎల్ పురం పంచాయతీలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, గ్రామ సర్పంచ్ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: డాక్టర్ బంగారయ్య ఆధ్వర్యంలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ సీఎం జగన్ విద్యార్థుల కోసం మంచి పథకాలు అమలు చేశారన్నారు. డాక్టర్ బంగారయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని సీఎం జగన్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగువల్లి రత్నం, జెడ్పీ టీసీ గోసల కాసులమ్మ, కొప్పిశెట్టి హరి పాల్గొన్నారు.

మధురవాడ: భీమిలి నియోజకవర్గం 5వ వార్డు (వైఎస్సార్ కాలనీ)లో వార్డు ప్రెసిడెంట్ పోతిన హనుమంతరావు ఆధ్వర్యంలో గురువారం సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి కేక్‌ను కట్ చేశారు. ఏపీకి జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని ముత్తంశెట్టి వివరించారు. ఈ కార్యక్రమంలో 5, 7 వార్డుల పార్టీ అధ్యక్షులు, 7వ వార్డు మహిళా అధ్యక్షురాలు రజని ఇతర పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పరవాడ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పరవాడ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందించడం కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. అనంతరం పరవాడ బాలుర, బాలిక వసతి గృహాల్లో రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ నదియా, నాయకులు చుక్క రామునాయుడు, కోన రామారావు, బొద్దపు చిన్నారావు, పెదిశెట్టి శేఖర్, కూంద్రపు సీతారామయ్య, బొండా శ్రీను, బండారు రామారావు, బండారు కృష్ణారావు, రెడ్డి శ్రీను, వెన్నెల సన్యాసిరావు, పైల అప్పలనాయుడు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

మాజీ ఎమ్మెల్యే పీలా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వైసీపీ పాలనలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. జిల్లా విద్యా శాఖ కార్యాలయం వద్ద సమగ్ర సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ సర్వ శిక్షా అభియాన్ పార్ట్ టైం అధ్యాపకుల జీతాలు 4300 నుండి 14వేలు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. సైకో జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారిని మోసం చేశాడని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చదువు చెప్పాల్సిన గురువులను మద్యం దుకాణాల ముందు కాపలా పెట్టి అవమానించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు, సిరసపల్లి సన్యాసిరావు, తలారి కాశీ నాయుడు, కొప్పాక బాబురావు, గోవింద, రాజు, కరణం రమణ, అనకాపల్లి జిల్లా జేఏసీ గౌరవ అధ్యక్షులు వి.వెంకట్రావు, జిల్లా జేఏసీ అధ్యక్షుడు తట్ట కృష్ణ, అనకాపల్లి జిల్లా పార్ట్ టైం టీచర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు నంబరు సత్యారావు, అధ్యక్షులు ఎంవి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రామచంద్ర, జేఏసీ కన్వీనర్ పి.సతీష్, జేఏసీ సెక్రటరీ జి.నాగేశ్వరావు, సిఆర్ఎంటి జాయింట్ సెక్రెటరీ రమణ, కోశాధికారి ఎ.ఖాదర్, అచ్యుత, కృష్ణ, నూకేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల ఎంపిపి పెదబాబు సూచించారు. గురువారం మాడుగులలో మండలంలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలానికి సంబంధించి 850 మందికి ఈ ట్యాబ్‌లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, ఎంఇఒలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - సింహాచలం: అల్లూరి జిల్లా చింతపల్లిలో సీఎం జగన్ పర్యటించే క్రమంలోనే ఆయన విశాఖ ఎయిర్‌పోర్టుకి గురువారం ఉదయం చేరుకున్నారు. సీఎం జగన్‌కు ఉప ముఖ్యమంత్రి బూడిముత్యాల నాయుడు, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో చింతపల్లికి జగన్ వెళ్లారు.

రౌతు బ్రదర్స్ ఔదార్యం

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రీవెన్స్ జిల్లా విభాగం జనరల్ సెక్రటరీ, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను సోదరులు వారి సొంత నిధులతో తగరపువలసలో ఉన్న భరోసా లిటిల్ హ్యాగ్స్ ట్రస్ట్‌లో సుమారు 30 మంది పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముదసల శ్రీను ట్రస్ట్ నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

విశాలాంధ్ర - భీమిలి: యువగళం పాదయాత్ర ముగింపు మహా సభకు జీవీఎంసీ 1వ డివిజన్ కొత్తపేట ప్రాంత నివాసి సీనియర్ టీడీపీ కార్యకర్త అమజూరి అప్పారావు పోలిపల్లి వెళ్తుండగా నేలబావిలోని ప్రమాదవశాత్తు పడిపోయారు. ప్రాణాపాయం లేకుండా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ పిట్ట సురేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్నింటి సత్తిబాబు, విశాఖ పార్లమెంటరీ యూత్ సెక్రటరీ పిల్ల రాజేష్, సీనియర్ నాయకులు భీమవరపు ప్రకాష్, ఇంటి నర్సింగ్‌రావు, తమ్మిన ఆది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

విశాలాంధ్ర - పద్మనాభం: పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి జేసీ ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది పోలీసు వారి సహకారంతో ఏనుగుపాలెం కొండపై ఆక్రమించుకున్న సర్వే నెంబర్ 317లో ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అందులో కడుతున్న అక్రమ కట్టడాలను జేసీబీతో పూర్తిగా ధ్వంసం చేసి ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఏది ఏమైనప్పటికీ శాశ్వత పరిష్కారం దీనికి మార్గమని స్థానికులు వేడుకుంటున్నారు.

అంగన్వాడి కార్మికుల మానవహారం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి కార్మికులు చేపడుతున్న సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద అంగన్వాడి కార్మికులు భారీ మానవహారం నిర్వహించారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కే.కొండమ్మ, సత్యవతి, జి.పవిత్ర, మీనా, బుజ్జి పాల్గొన్నారు.

వైకుంఠ దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి వైకుంఠ (ఉత్తర) ద్వారా దర్శనం ఏర్పాట్లు పూర్తయినట్లు కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి శనివారం కావటంతో స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కు భక్తులు సుమారుగా 50వేల మంది దర్శించుకోవచ్చునని అందుకు తగు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దేవాదాయ శాఖ, జిల్లా పోలీస్, అగ్నిమాపక, ఆరోగ్య, జి.వి.ఎం.సి అధికారులు, సిబ్బంది సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలోని ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ వారు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నక్కపల్లి మండలంలోని చీడిక అనే గ్రామంలో ఉన్న వంద మంది గిరిజనులకు దుప్పట్లు పంచిపెట్టారు. అంతే కాకుండా ఇదే గ్రామానికి చెందిన ఏడు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులు అందజేశారు.

GREATER VISAKHAPATNAM SMART CITY CORPORATION LIMITED, VISAKHAPATNAM(GVSCCL)
Ref.No: GVSCCL/Admin/222 (Admin-Est) /2021-22; dated 15/12/2023
RECRUITMENT NOTIFICATION (2nd Call)
GVSCCL desires to recruit certain positions. The qualification criteria and other details can be downloaded from website of www.gvmc.gov.in & www.gvsccl.com
1. Company secretary (CS) - 1 No; 2. Deputy Manager (F&A) - 1 No;
3. Assistant Manager (Admin) - 1 No
The applications can be mailed in the prescribed format along with resumes and supporting documents to visakhapatnamsmartcity@gvsccl.in. The notification is available in www.gvmc.gov.in & www.gvsccl.com from 21/12/2023 to 31/12/2023.
For more details Contact : E-mail :visakhapatnamsmartcity@gvsccl.in, Mobile No.9603336622.
Sd/- MD & CEO, GVSCCL

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పరవాడ: వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా వీఆర్ఏల సంఘం జిల్లా కోశాధికారి ఎం.సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పరవాడ తహశీల్దారు కార్యాలయం వద్ద మండల వీఆర్ఏలు ఆందోళన చేపట్టారు. తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేసారు.

వీఆర్ఏల కనీస వేతనాలు పెంచాలని, నామినీగా ఉన్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసారు. కార్యక్రమంలో ఆర్.శంకర్రావు, టీ.సన్యాసమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - పరవాడ: తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె పదోరోజుకి చేరింది. గురువారం పరవాడలో తహశీల్దారు కార్యాలయం వద్ద గల దీక్షా శిబిరం నుండి అంగన్వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో కార్యాలయం కూడలిలో మానవహారం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.నాగశేషు మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు, న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని అన్నారు. యూనియన్ నాయకులు పుష్ప, సిహెచ్.దేవి, ఎం.రమణి, జి.అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

మ్యారేట్ హెూటల్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మాధవధార మెయిన్ రోడ్డు నుండి అక్కయ్యపాలెం నరసింహనగర్ రైతుబజార్ వరకు రోడ్డు విస్తరణ పనులు నేపథ్యంలో జోన్ 5 పరిధిలో గల మ్యారేట్ హెూటల్ జంక్షన్ నుండి విద్యుత్తు సబ్ స్టేషన్ వరకు ఉన్న 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు గురువారం ఉదయాన్నే జోన్ 5 ఏసిపి రామకృష్ణ, టిపివో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికులు కొంతసేపు తీవ్ర ఆందోళనకు దిగినప్పటికీ వారందరికీ నచ్చజెప్పి విస్తరణ పనులు సమర్థవంతంగా ముందుకు సాగించారు. అయితే ఈ రోడ్డులో 22 భవనాలు ఉన్నాయి. వీటిలో ముగ్గురు కోర్టును ఆశ్రయించడంతో వారికి ఇంజక్షన్ ఆర్డర్ ఉంది. వీరితో కూడా జీవీఎంసీ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్ స్థాయిలో సంప్రదింపులు జరిపి త్వరలో ఈ భవనాలకు కూడా తొలగింపు చర్యలు చేపడతామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు పంపిణీ చేశారు. వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి శ్రీరాంపురం జట్టు కాగా, ద్వితీయ స్థానంలో రేబాక జట్టు కైవసం చేసుకుంది. అలాగే కబడ్డీ పోటీల్లో మొదటి స్థానంలో పాయకరావుపేట జట్టు, ద్వితీయ స్థానంలో పెంటకోట జట్టు నిలిచింది. గెలుపొందిన జట్లకు నగదు బహుమతితో పాటు మెమెంటో అందజేశారు. వైసిపి నాయకులు దేవవరపు సూర్య చక్రం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మీసం రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు గెలుపొందిన జట్లకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పల్లెల మణికంత స్వామి, కే. సుందరలత, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, గోసాల రమణ, మేడిశెట్టి రాము, మైలపల్లి అశోక్ చక్రవర్తి, దోమాడ సుందరం, కేసనకుర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇన్వెస్టర్స్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎన్ఎస్ఇ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సెక్యూరిటీస్ మార్కెట్ ఇన్వెస్టర్ల అవసరాలను తీర్చడానికి, సెబితో పాటుగా స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలతో కలిసి వైజాగ్ (విశాఖపట్నం)లో "ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్"ని స్థాపించాయి. ఎన్ఎస్ఇ నిర్వహించే పెట్టుబడిదారుల సేవా కేంద్రాన్ని సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.వి.మురళీధర్‌రావు, అంకిత్ శర్మ, రీజనల్ రెగ్యులేటరీ సంతోష్ మోహన్ దాస్ సమక్షంలో ప్రారంభించారు. ఎన్ఎస్ఇ హెడ్ (దక్షిణం) సెబీ ఎన్ఎస్ఇ నుండి ఇతర అధికారులు పాల్గొన్నారు. పెట్టుబడిదారుల సేవా కేంద్రం సెక్యూరిటీల మార్కెట్‌లో లిస్టెడ్ కార్పొరేట్ సంస్థలు ఇతర నమోదిత మధ్యవర్తులపై పెట్టుబడిదారుల ఫిర్యాదుల పరిష్కారాన్ని సులభతరం చేస్తుంది. పెట్టుబడిదారుల సేవల కోసం 8655648311ను సంప్రదించాలని కోరారు.

యాత్రికుల రెండు బస్సులను దగ్ధం చేసిన మావోయిస్టులు

విశాలాంధ్ర - చింతూరు: చత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలో మావోయిస్టులు రాయల్ ట్రావెల్స్ చెందిన బస్సును గురువారం రాత్రి ప్రయాణికులను దింపేసి దగ్ధం చేశారు. అలాగే రాయపూర్ నుండి ఆవుపల్లి వెళ్లే మరో బస్సును ప్రయాణికులు దింపేసి దొగ్గాయిగూడ గ్రామ సమీపంలో దగ్ధం చేశారు. ఈ రెండు సంఘటనలో జిల్లా ఎస్పీ ఆంజనేయ వర్మ నేయ ధ్రువీకరించారు.

రోడ్డు భద్రతపై ర్యాలీ

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్ ఇండియా సేఫ్టీ ఆన్ రోడ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ జి.రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడవకూడదన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తారకేశ్వరరావు, అకాడమిక్ డీన్ ఎస్.వి.గోవిందరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎంఆర్‌వి శేషగిరి, అసిస్టెంట్ డీన్ హఫసా, ప్రైమరీ ఇంచార్జ్ ఎస్.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వేటగాడు ఆడియో సీడీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ భేటీ అయ్యారు. యువగళం బహిరంగ సభ విజయవంతమైన అనంతరం చంద్రబాబు నాయుడు విజయవాడకు తిరిగి వెళుతున్న సమయంలో గురువారం విశాఖ విమానాశ్రయంలో బి.వి.రామ్ ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వేటగాడు ఆడియో సిడిని చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో చంద్రబాబు

నాయుడు వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎన్.అమరనాద్ రెడ్డి, పరిటాల సునీత తదితరులున్నారు.

వీజేఎఫ్ ఎన్నికలకు బ్రేక్....

జనవరి 3 తేదీకి విచారణ వాయిదా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వైజాగ్ జర్నలిస్టుల ఫోరం (విజెఎఫ్ (ప్రెస్ క్లబ్) ఎన్నికలకు బ్రేక్ పడ్డాయి. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యత్వాలు ఇచ్చిన తరువాత ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జర్నలిస్టులు అభ్యర్థనను పరిగణలోనికి తీసుకున్న న్యాయస్థానం ఆంధ్రప్రదేశ్ సొసైటీస్ యాక్ట్ 2001, విజెఎఫ్ బైలాలోని అంశాలను పూర్తిగా పరిగణలోనికి తీసుకొని నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించాలని సూచిస్తూ ఈ కేసుని జనవరి 3వ తేదీకి వాయిదా వేశారు. తమకు అన్యాయం జరిగిందని భావించిన జర్నలిస్టులు జిల్లా కోర్టులో రెండు పిటీషన్ దాఖలు చేశారు. ఈ కేసులపై జిల్లా కలెక్టర్, జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డీఐజీ బాలక్రిష్ణ, ఎన్నికల అధికారి ప్రభాకరశర్మ, పాత కార్యవర్గ అధ్యక్షుడు జి.శ్రీనుబాబు, ఆర్. నాగరాజు పట్నాయక్‌లకు నోటీసులు జారీ చేసింది. గురువారం మూడు దఫాలుగా రెండు కేసులపై ఫిర్యాదుదారుల వాదనలు విన్న న్యాయస్థానం సొసైటీ యాక్టు ప్రకారమే స్టాంప్స్ అండ్ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారికి సూచించింది. విజెఎఫ్ ఎన్నికలు బైలా ప్రకారం నిర్వహిస్తూ అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు సభ్యత్వాలు ఇవ్వాలని కోర్టు సూచించింది. సభ్యత్వాలకు జర్నలిస్టులు దాఖలు చేసే మీడియా సంస్థల అనుబంధ పత్రాలు కూడా ఒరిజినల్ అయి ఉండాలని, ఫేక్ డాక్యుమెంట్స్ సమర్పించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా కోర్టు హెచ్చరించింది. అసలు సొసైటీ ఎన్నికల విషయంలో సంబంధం లేని, అర్హత లేని అంశాల్లోకి ఎందుకు వేలు పెట్టాల్సి వచ్చిందని, ఎందుకు నిబంధనలు పాటించలేదని కూడా రిజిస్ట్రేషన్స్ డిఐజీని న్యాయస్థానం ప్రశ్నించింది. దానికి డిఐజి బాలక్రిష్ణ సమాధానమిస్తూ జర్నలిస్టులు స్పందనలో ఫిర్యాదు చేసిన అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ కమిటీ వేసి ఈ బాధ్యతను తమకు అప్పగించారని కోర్టుకి విన్నవించారు. వర్కింగ్ జర్నలి స్టులు సభ్యత్వాలు ఇచ్చే విషయంలో ఎవరైనా నకిలీ డాక్యుమెంట్లు పెట్టినా, వాటిని కమిటీ ఆమోదించినా, వాటిపై ఎవరైనా అభ్యంతరం తెలియజేసి కోర్టులో వాటిని రుజువు చేస్తే మాత్రం దానికి సదరు సభ్యత్వంపై దరఖాస్తు చేసిన వారే బాధ్యులు అవుతారని కూడా కోర్టు హెచ్చరించింది. గతంలో జరిగిన కొన్ని ఎన్నికలకు సంబంధించిన విషయాలను కూడా జిల్లా న్యాయస్థానం ఉదహరించింది. మొత్తానికి విజెఎఫ్ ఎన్నికలు మళ్లీ నిలిచిపోవడం ఇన్నేళ్లుగా ప్రెస్ క్లబ్ సభ్యత్వానికి లైన్ క్లియర్ కావడం తోపాటు, నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగే వెసులుబాటు వచ్చినందుకు విశాఖలోని అర్హులైన జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గంగవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన గంగవరంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి డి.నాగ మహేష్, సచివాలయ కన్వీనర్ ఎం.కృష్ణ పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలో వేములవలస జంక్షన్లో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. పీహెచ్‌సీలో రోగులకు ఫలాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, గండ్రేడ్డి శ్రీను, బొట్ట రామకృష్ణ, మహంతి శివాజీ, మణి శంకర్ నాయుడు, షినగం దామోదర్‌రావు, చిన్న రామారావు, అప్పలస్వామి నాయుడు, కోన శ్రీను అప్పలరాజు, ముసలి నాయుడు, స్వామి, ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

యస్.రాయవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా

నిర్వహించారు. మండల వైసిపి అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు ఆధ్వర్యంలో ఎస్.రాయవరంలోని వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సర్వసిద్ధి, పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు.

రావికమతం: మండల పరిషత్ కార్యాలయంలో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, ఎంపీపీ పైల రాజులు ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం నిరుపేదలకు బట్టలను పంపిణీ చేశారు. కొత్త కోటలో డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్మడి సత్యదేవ్, గుమ్మడి దొరబాబు తదితరులు మెక్కలు నాటారు. కార్యక్రమంలో టి.అర్జాపురం మాజీ సర్పంచ్ ఇళ్లపు సన్యాసినాయుడు, మాజీ కోపరేటివ్ అధ్యక్షులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: వైసీపీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డ సత్తిబాబు ఇంటివద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ

జన్మదిన వేడుకలను మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, సొసైటీ చైర్మన్ ముత్యాల మురళి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నర్సీపట్నం ఎమ్మెల్యే

పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరంలో గణేష్ సతీమణి కళావతి, మాకవరపాలెం ఎంపీపీ సత్యనారాయణ, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వాసు, భద్రాచలం, హరిబాబు, భీమిరెడ్డి, గోవింద బాల, నారాయణరావు, శ్రీధర్ నాయుడు, వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనతోనే అభివృద్ధి

సాధ్యమని గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, అరకు అసెంబ్లీ ఆశావహ అభ్యర్థి జపరంగి అశ్వద్ధామ పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం అరకులోయ ఏరియా ఆసుపత్రిలోని బాధితులకు రొట్టెలు, పాలు, పండ్లను ఆయన అందజేశారు. గత నాలుగున్నర ఏళ్ల ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందమయమైన జీవితాన్ని గడుపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చినలబుడు పంచాయితీ సర్పంచ్ ఉపేంద్ర, వైసిపి నాయకులు విశ్వనాథము, తమన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంధన పొదుపు వారోత్సవాలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు సందర్భంగా విద్యార్థులకు పొట్టి శ్రీరాములు ట్రస్ట్ చైర్మన్ పి ఎం ఎల్ నరసింహమూర్తి బహుమతులు ప్రదానం చేశారు. ఇందన పొదుపు వారోత్సవాలు ముగింపు సందర్భంగా అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలను పి ఎం ఎల్ నరసింహమూర్తి బహుమతులు అందజేశారు. అనంతరం కాలేజీ ప్రిన్సిపాల్ వి సుశీల కుమార్, ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, పి ఎం ఎల్ నరసింహమూర్తి ని ఘనంగా సన్మానించారు. విశాఖ జిల్లా లైన్స్ క్లబ్ చైర్ పర్సన్ కడిమి హను మంతరావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

తప్పుతోవ ప్రకటనలకు వినియోగదారుల చట్టంతో కళ్లెం

విశాలాంధ్ర - పరవాడ: అనైతిక వ్యాపారాలు, తప్పుదోవ పట్టించే ప్రకటనలను అరికట్టడానికి వినియోగదారుల రక్షణ చట్టం అండగా నిలుస్తుందని మండల విద్యాశాఖాధికారిణి జి.సాయిశైలజ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం వాడచీపురుపల్లి జెడ్పీ హైస్కూల్లో 'ఈ కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ' అంశంపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. మోసపూరిత ప్రకటనల్లో కనిపించే సెలబ్రిటీలపై మరే ప్రకటనలోనూ కనపడకుండా వినియోగదారుల చట్టం ప్రకారం ప్రభుత్వం మూడేళ్ల నిషేధం విధిస్తుందన్నారు. కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ కన్స్యూమర్ క్లబ్‌ల ద్వారా ఈ చట్టంపై విద్యార్థులు అవగాహన

పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూ మర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, హైస్కూల్ హెచ్ఎం విక్టోరియా రాణి, సొసైటీ ప్రతి నిధులు సామోజు శ్రీను, సూరాడ రాజేంద్ర, వాసుపల్లి పుష్యమిత్ర, కన్నూరి హరి పాల్గొన్నారు. ఈ కామర్స్,డిజిటల్ వర్తకం, వినియోగ దారుల రక్షణ' అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.

ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కొరుప్రోలు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ.ఎస్.ఏ.మూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రం ఎస్. రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి కాకర దేవి, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు చేతుల మీదగా అందజేశారు.

మాకవరపాలెం: జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ సత్యనారాయణ పంపిణీ చేశారు. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వాసు, వైయస్ఆర్ సీనియర్ నాయకులు భద్రాచలం, వైస్ ఎంపీపీ లక్ష్మి, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవింద, హరిబాబు, యూత్ ప్రెసిడెంట్ పల్లా శ్రీను, ఎంఈఓ మూర్తి, ప్రధానోపాధ్యాయులు అచ్యుత రామయ్య పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లో ఐటీడీఏ పీఓ పర్యటన

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య గురువారం మండలంలోని కొండరెడ్ల గ్రామాలను సందర్శించారు. ఎత్తైన కొండలపై ఉన్న వున్న చింతలపాడు గ్రామాన్ని కాలినడకన సందర్శించారు. కొండారెడ్డి కుటుంబాలకు పక్క నివసిత గృహాలు ఏర్పాటు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య , ఆరోగ్యంపై ఆరా తీశారు. చింతలపాడు ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కూన వరం, విఆర్ పురం, రెవెన్యూ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బేతెస్థ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో క్రైస్తవులు, యువకులు, చిన్నారులు కలసి క్రిస్మస్ నిర్వహించి కేక్ కట్ చేశారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బేతేస్థ చర్చి పాస్టర్ సాల్మన్‌రాజ్, చర్చి సంఘస్తులు ఎస్తేరు రాణి, ఇస్సాకు, శ్రీకాంత్, తబీతా, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి అప్పన్న ఆలయానికి గుమ్మడి కాయలు తరలింపు

విశాలాంధ్ర - హుకుంపేట: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రం నుంచి సింహాచలంలో వరాహ నరసింహస్వామి దేవాలయానికి కూరగాయాలు, గుమ్మడి కాయలు గురువారం పంపించారు. స్థానిక కోరిబిల్లి కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో స్థానికంగా పండే కూరగాయాలు, చింతకాయలు, గుమ్మడికాయాలు సేకరించి వాటిని ప్రత్యేక వాహనంలో దేవస్థానానికి పంపించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏ.పి. భూ హక్కుల చట్టం తక్షణం రద్దు చేయాలి

విశాలాంధ్ర - చోడవరం: ఏ.పి. భూ హక్కుల చట్టం 27/2023 ను తక్షణమే రద్దు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ చోడవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం కోర్టు వద్ద నిరవధిక సమ్మె కు దిగారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రెగుల డేవిడ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరమైన భూ హక్కులను కాలరాసే కొత్త చట్టాలు వలన అమాయక రైతాంగం మోసపోతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గొర్లే కృష్ణ వేణి, జి.వి.సత్యనారాయణ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స ప్రత్యేక శిబిరం నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 15 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. విశాఖపట్నం కేజీహెచ్‌కి చెందిన శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఆనంద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ గంగునాయుడు, డాక్టర్ షహనాజ్ సాదియా, సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి పాల్గొన్నారు.

సబ్సిడీపై రైతులకు విత్తనాలు

విశాలాంధ్ర - రాంబిల్లి: మిచౌంగ్ తుఫాను కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మండలంలో మొత్తం 1700 ఎకరాలలో వంట నష్టం జరిగినట్లు వ్యవసాయాధికారి సి.సుమంత తెలిపారు. గురువారం మండలంలో గల మర్రిపాలెం, రజాల అగ్రహారం రైతులకు తుఫాను కారణంగా నష్టపోయిన వరినారు మడులలో మరలా

విత్తనాలు వేసుకోవడం కోసం జెడ్పీటీసీ దూళి నాగరాజు, ఎంపిపి జి.శిరీషా, శ్రీనుబాబుల చేతుల మీదుగా 80శాతం సబ్సిడీపై 160 క్వింటాళ్ల ఎన్ ఎల్ ఆర్ 34449,ఎమ్ టి యూ 1121,కె ఎన్ ఎమ్ 1638 రకాల విత్తనాలను అందజేశారు.

మన్య ప్రాంతానికి మొండి చేయి చూపిన ముఖ్యమంత్రి

గిరిజనుల ఆశలపై నీళ్లు చల్లిన జగన్మోహన్ రెడ్డి

తెదేపా అరకు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన్య ప్రాంతానికి మొండి చెయ్యి చూపారని గిరిజనుల ఆశలపై నీళ్ళు చల్లి వెళ్లి పోయారని తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంత పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మన్య ప్రాంతా అభివృద్ధికి గిరిజనుల సంక్షేమానికి వరాల జల్లు కురిపిస్తారని ఆశించిన గిరిజనులకే గాక, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల ఆశలపై నీళ్లు చల్లి వెళ్లి వెళ్లిపో యారన్నారు. మన్య ప్రాంతంలో ఎన్నో సమస్యలు రాజ్యమేలు తున్నప్పటికీ కేవలం తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించు కునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసి విద్యా వ్యవస్థలో సాంకేతిక విప్లవం తీసుకొస్తు న్నామంటూ తూతూ మంత్రంగా ట్యాబ్ లు పంపిణీ చేసి మమ అనిపించారన్నారు. మన్యంలో నిర్వీర్యం అయిపోతున్న ఒకటి బై 70 చట్టం అమలు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్, జీవో నెంబర్ త్రీ రద్దు, అంగన్వాడీల నిరవధిక సమ్మె, ఇటువంటి వాటిపై నోరు మెదపని ముఖ్యమంత్రి వేలాదిగా జనాన్ని తరలించి పిల్లలతో కేక్ పార్టీ చేసుకున్నారని ఆమె ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి సంక్షేమం ముసుగులో సర్వం దోచు కుంటున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, గడచిన నాలుగున్నర ఏళ్లలో రాష్ట్ర అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం చేసిన మేలు ఏమీ లేదన్నారు. వైకాపా పాలనలో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు తెదేపా వైపు చూస్తున్నారని ఈ క్రమంలోనే యువగళం పాదయాత్రకు జననీరాజనం లభించిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో అరకు పార్లమెంటు సహా మన్య ప్రాంతంలోని ఏడు గిరిజన నియోజకవర్గాలలో తెదేపా విజయ దుందుభి మోగించి రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం కొలువు తీరడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఆ పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, మహిళా నాయకురాళ్లు సేవ ఈశ్వరమ్మ, దేపూరి వెంకటలక్ష్మి, కోరాబు స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - దేవీపట్నం : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు కేడర్ గురువారం మండల కేంద్రమైన ఇందుకూరుపేట లోని స్వర్గీయ రాజశేఖర రెడ్డి స్మారక విగ్రహం వద్ద ఘనంగా జరుపుకొన్నారు . ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బడుగు బలహీన రైతు పక్షపాతిగా వై ఎస్ జగన్ చేపడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న జన రంజకమైన పాలనను పలువురు కొనియాడారు. ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు కందుల బాబ్జీ మరికొందరు జెడ్పిటీసి శీర్షం సత్యవేణి శీర్షం పెద్ద అబ్బాయి దొర పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు.

వైకుంఠ ఏకాదశినాడు రుషికొండ శ్రీవారి ఆలయంలో ప్రత్యేక దర్శనాలు

ఏఈఓ జగన్మోహనాచార్యులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 23వ తేదీ శనివారం రోజున రుషికొండ వద్ద శ్రీవారి ఆలయంలో ప్రత్యేక దర్శనాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ ఏఈవో జగన్మోహనా చార్యులు తెలిపారు. ఆ రోజు ఉదయం 4.00 నుంచి 6.00 గంటల వరకు ప్రముఖులకు, అధికారులకు, దాతలకు వీఐపీ దర్శనాలు ఉంటాయని, 6 గంటల తర్వాత సర్వదర్శనాలు మొదలవుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను కొండ కింద భాగంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. కార్లు ఇతర వాహనాలు మెయిన్ ఆర్చ్ ద్వారా లోపలికి ప్రవేశించి ఎండాడ వైపు ద్వారం నుంచి బయటకు వెళ్లవలసి ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు ఆలయ అధికారులకు సహకరిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంగన్వాడీల కనీస సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చీడికాడ : అంగన్వాడీల కనీస సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని అంగన్వాడీ కార్యకర్తలు పదోవ రోజు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రొంగలి దేవుడు నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని వారికి ప్రమోషన్ లు ఇవ్వాలని మెనూ చార్జీలు పెంచాలని హెల్పర్ల ప్రమోషన్ల వయసు 50 సంవత్సరాలకు పెంచాలని సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని యఫ్ ఆర్ యస్ యాప్ రద్దుచేసి పని భారం తగ్గించాలని తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అన్నారు అంగన్వాడి సెంటర్ల తలుపులు బద్దలు కొట్టి వేర్వేరు సిబ్బందికి సెంటర్లును నడిపే బాధ్యత అప్పగించడం దారుణమన్నారు అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించే వరకు దీక్షలు విరమించే ప్రసక్తి లేదన్నారు వారి సమస్యలు పరిష్కరించుకుంటే దీక్షలు మరింత ఉదృతం చేస్తామన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి కనీస సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు జానకి సిపియం నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ పాల్గున్నారు

వరికుప్ప దగ్ధం.. ఆరుగాలం శ్రమించిన పంట నష్టం

విశాలాంధ్ర - చింతపల్లి : వరికుప్ప దగ్ధం కావడంతో గిరి రైతు గగ్గోలు పెడుతున్న సంఘటన మండలం లోని చౌడుపల్లి పంచాయతీ బయలుకించంగి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఆ పంచాయతీ సర్పంచ్ గెమ్మెల లలిత, వైకాపా నాయకుడు సింహాచలం అందించిన వివరాల ప్రకారం ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంట ఈ మధ్యకాలంలో కురిసిన తుఫాన్ కారణంగా చెడిపోతే మిగిలిన పంటను కుప్ప వేసుకున్న గిరి రైతుకు ఆ కుప్ప దగ్ధం కావడంతో చేతికి అంది వచ్చిన పంట నోటికి చేరలేదని అన్నారు. కుటుంబ సమేతంగా కష్టపడి పండించిన వరి పంట ఆశాజనకంగా ఉన్నప్పటికీ నాడు తుఫాన్ నేడు అగ్నికి పంట మొత్తం ఆహుతి అయిందని రైతు కావడం చిన్నాలు దొర కుటుంబం కన్నీటి పర్యంతం అయిందన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీడికాడ : మండల కేంద్రంలోని బైలుపూడిలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. చీడికాడ హాస్పిటల్ లో రోగులకు పండ్లు రొట్టిలు పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా మంజూరైన వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డును పంపిణీ చేశారు అలాగే జడ్పీహెచ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించిన నూతన ట్యాబులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరచా జయమ్మ నారాయణ మూర్తి వైకాపా మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు లాలం జానకిరామ్ దర్మిశెట్టి కొండబాబు ఈర్లీ చైతన్య జాజిమొగ్గలా సత్యనారాయణ స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపడుతున్న సమ్మె మండలంలో కొనసాగుతుంది. ఈ నెల 16 నుంచి 19 వరకు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. 20 నుంచి విధులు బహిష్కరించి సమ్మెలోకి దిగి జిల్లా కేంద్రంలో ఆందోళనలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తుండడంతో గురువారం మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో సీఆర్పీలు లేక ఖాళీగా కుర్చీలు దర్శనమిస్తూ బోసిపోయింది. సిఆర్పిలు విధుల్లో లేకపోవడంతో విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించే పలు పనులు నిలిచిపోతున్నాయంటూ పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు.

భైరవ స్వామిని దర్శించుకున్న చినరాజప్ప

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి క్షేత్ర పాలకుడు భైరవ స్వామి వారిని రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప దర్శించుకున్నారు. స్వామివారికి మాజీ మంత్రి రాజప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జిల్లా తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల్లో బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91 వ వార్డు లక్ష్మీ నగర్ నాలుగు కొళాయిలు జంక్షన్ ప్రైమరీ స్కూల్ దగ్గర స్టీఫెన్ పాల్ చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ మరియు న్యూ ఇయర్ వేడుకల్లో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం తేడా లేకుండా పరిపాలన సాగిస్తున్న వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ అందరూ బాగుండాలని ఎప్పుడూ ఒకరు మంచిని కోరుతూ ప్రార్థనలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రిగా వస్తేనే మన భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ షాలా పాల్, పాస్టర్ శ్యామల రాజ్, బండి దుర్గేష్, ఉమా మహేశ్వరరావు, తెలుకుల రమేష్, ఇ.శ్రీను గంగరాజు, వెంకట్, సత్య కళ కృపామని, ఆదినారాయణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - అరకులోయ : స్థానిక మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారము డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షతన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఈనెల 22న జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంలో భాగంగా ఇస్తామని గణిత శాస్త్ర అధ్యాపకులు, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ కొండబాబు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్-ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, గణేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

జీ తెలుగులో ఆదివారం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్ బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందనీ ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా టీవీ ప్రేక్షకుల ముందుకి రానుంది అన్నారు. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవు తుందన్నారు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుందనీ, పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుందనీ, అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందేనని చెప్పారు.

ఎవల్యూటిజ్ విశేషమైన వృద్ధి, భవిష్యత్తు ఆదాయ లక్ష్యాలు వెల్లడి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయంగా ఉన్న ఐటి ఆధారిత సేవలు మరియు ఐటి ఉత్పత్తుల కంపెనీ ఎవల్యూటిజ్, ఈరోజు తన సంవత్సర-సంవత్సరానికి రెండంకెల వృద్ధిని ప్రకటించింది. ప్రస్తుతం భారతదేశంలో 650 మంది నిపుణులతో బలమైన శ్రామికశక్తిని కలిగి ఉంది, వీరిలో 500 మంది విశాఖపట్నం మరియు హైదరాబాద్‌లో పని చేస్తున్నారు మరియు అదనంగా 150 మంది గ్లోబల్ లొకేషన్‌లలో పనిచేస్తున్నారు, కంపెనీ తన కార్యాచరణ స్థాయి మరియు సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని ప్రదర్శించింది. ఎవల్యూటిజ్ ఒక ప్రముఖ రాబోయే తరం ఐటి ఉత్పత్తులు, ప్లాట్‌ఫారమ్‌లు మరియు ఐటి సేవల కంపెనీ. ఈ కంపెని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా మరియు ఇతర డీప్ టెక్ ప్లాట్‌ఫారమ్‌లపై అధునాతన ఉత్పత్తులు మరియు ప్లాట్‌ఫారమ్‌లను నిర్మిస్తోంది. వివిధ సంస్థలకు హామీ ఇవ్వబడిన వ్యాపార ఫలితాలు, అంతరాయం లేని కస్టమర్ సేవలు, మరియు తదితర ఐటి, డిజిటల్ సేవలను ఎవల్యూటిజ్ అందిస్తోంది.

వైసీపీ అక్రమాలపై పోరాడితే చంపేస్తారా...

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖలో వైసీపీ చేస్తున్న అక్రమాలపై శాంతియుతంగా పోరాడితే చంపేస్తా మని బెదిరిస్తారా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. వైసిపి భూ కబ్జాలను ప్రజలకు తెలియజేస్తున్న 22 వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. విశాఖ కేంద్రంగా వైసీపీ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు చేస్తున్న అక్రమాలు, చట్ట ఉల్లంఘనలపై న్యాయ పోరాటం చేస్తున్న మూర్తి యాదవ్‌ని చంపిస్తామని బెదిరించడం అధికార పక్షం వైఖరిని తెలియచేస్తోందన్నారు. ప్రశ్నించడం, చట్ట ఉల్లంఘనలపై పోరాడటం ప్రజాస్వామ్యంలో భాగమని, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేని పాలకులు, వారి అనుయాయులు న్యాయ పోరాటాలను తట్టుకోలేకపోతున్నారని, విశాఖలో రుషికొండను తొలిచేసి ప్యాలెస్ నిర్మించడంపై, దసపల్లా భూముల వ్యవహారం, టిడిఆర్ స్కామ్, టైకూన్ కూడలి మూసివేత, క్రైస్తవ ఆస్తులను కొల్లగొట్టి భారీ భవనాలు నిర్మించడం లాంటి అనేక వైసీపీ నేతల అక్రమాలపై మూర్తి యాదవ్ పోరాడుతు న్నారని అభినందించారు. జీవీ ఎంసీలో చోటు చేసుకుంటున్న అవినీతి చర్యలు, తప్పుడు ర్యాటిఫికేషన్లపై కౌన్సిల్ సమావేశాల్లో బలంగా మాట్లాడుతున్నారని తెలిపారు. మూర్తి యాదవ్ కి ప్రాణ హాని తలపెట్టినవారిపై తక్షణమే పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి నగర పోలీసు కమిషనర్‌కి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఆయనకు ఏ చిన్నపాటి హాని కలిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రకటనలో హెచ్చరించారు. గురువారం ఉదయం విశాఖపట్నంలో ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూర్తి యాదవును కలిసి భరోసా కల్పించారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఎటపాక : గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు, గౌరవ ఎమ్మెల్యే ధనలక్ష్మి సూచనల మేరకు ఎటపాక మండలంలోని పురుషోత్తపట్నం లోని వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా, భారీ కేకును కట్ చేసి ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్‌రెడ్డి 2019 కి ముందు తాను చేసిన 3648 కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు, అంతేకాకుండా మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను కూడా ప్రజల కోసం తీసుకురావడం జరిగిందని తెలిపారు, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను నిర్మించి విజయవంతంగా నడుస్తున్న నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల వాళ్లు కూడా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పి తెలిపారు, అన్నా అంటే నేనున్నా అంటూ మా వెన్ను అంటే ఉండి మమ్మల్ని ప్రోత్సహించే, మా ఆశాజ్యోతి మా జగనన్న అని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, అన్నెం జయచంద్రారెడ్డి, భోగాల వీరారెడ్డి, కుందూరు రామిరెడ్డి, బైరెడ్డి నరేందర్ రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, ప్రగల్ల రమేష్, సా రెడ్డి పెద్ద శ్రీనివాస్ రెడ్డి, దామెర్ల దుర్గయ్య, భోగాల చెన్నారెడ్డి, వాసిరెడ్డి సుబ్బమ్మ, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

సంక్షేమ సారధి, అభివృద్ధి ప్రదాత సీఎం జగన్

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం అంతట సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త, జనులంతా ఎంతో బాగా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో కూడా జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లా డుతూ సంక్షేమ సారధి అభివృద్ధి ప్రదాత మన అందరి సీఎం జగన్మోహన్ రెడ్డి సీఎం అవడం మనందరం చేసుకున్న అదృష్టమని కుల మత ప్రాంతా పార్టీ వర్గ భేదాలు లేకుండా అందరికీ సమానంగా అన్ని సంక్షేమ పథకాలను అభివృద్ధి ఫలాలను అనేక కార్యక్రమాల ద్వారా సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ విద్య వైద్య పారిశ్రామిక రంగాలలో అనేక మార్పులు తీసుకొచ్చారని భవిష్యత్తు తరాలకి ఓ కొత్త బాట వేశారని అన్నారు. మరలా అతన్నే మనం సీఎం గా ఎన్నుకొని ఆంధ్రప్రదేశ్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు ,ఎంపీపీ రాంబాబు, అముజూరి అప్పారావు, ఈశ్వరరావు ,పద్దు, అబ్రహం, గురు నాయుడు ,శ్రీను, సత్యనారాయణ, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలి

వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి : ఏపీ సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే ముఖ్య మంత్రిగా మళ్లీ జగనే రావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ నగర అధికార ప్రతినిధి, నాయుడు తోట హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థాపకులు యతిరాజుల నాగేశ్వర్రావు ఆకాం క్షించారు. జీవిఎంసీ 94వ వార్డులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు, నాగేశ్వర్రావు అధ్వర్యంలో వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జోనొ 8 కార్యాలయం వద్ద గల స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన యతిరాజుల నాగేశ్వర్రావు భారీ కేకు కత్తిరించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. పేద మహిళలకు చీరలు, రోగులకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కనివినీ ఎరుగని విదంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని పేర్కొన్నారు. సమాజంలో అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందించారని, ప్రజలందరూ ఆయన్నే ముఖ్యమంత్రిగా కోరు కుంటున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ సిఎంగా జగనే రావాలని ఆయన ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు వైసీపీకి వస్తాయని ధీమా వ్యక్తం చేసిన నాగేశ్వర్రావు, పెందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేసారు. కార్యక్రమంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ పట్నాయక్, పార్టీ నాయకులు మేడిశెట్టి ఈశ్వర్రావు, నర్సింగ్‌రావు, రామక్రిష్ణ, జగదీష్, శంకర్ గొల్లయ్య జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ రీసైక్లింగ్ అంశాలపై ప్యానెల్ చర్చ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఇండియన్ పొల్యూషన్ కంట్రోల్ అసోసియేషన్ (ఐపిసిఏ) మరియు కియా ఇండియా నగర భాగస్వామి గ్రీన్ ఇనిషియేటివ్స్‌తో కలిసి విశాఖపట్నంలోని పామ్ బీచ్ హోటల్‌లో "ఎఫెక్టివ్ ప్లాస్టిక్ వేస్ట్ కలెక్షన్ రీసైక్లింగ్" అనే అంశంపై డైనమిక్ ప్యానెల్ చర్చను నిర్వ హించాయి. ఆంధ్రప్రదేశ్, ప్రాజెక్ట్ డ్రాప్ డిఆర్‌ఓపి (ప్లాస్టిక్ కోసం బాధ్యతాయుతమైన ఔట్‌లుక్‌ను అభివృద్ధి చేయండి) ముగింపు వేడుకలో. 150 మందికి పైగా బలమైన ప్రేక్షకులు హాజరైన ఈ మెగా అవేర్‌నెస్ ఈవెంట్‌లో గౌరవనీయులైన ప్యానలిస్ట్‌లు మరియు వాటాదారులు పాల్గొ న్నారు, వీరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలమోహన్‌దాస్‌బీ చైతన్య, నావల్ ఆఫీసర్స్ రెసిడెన్షియల్ ఏరియా బీ మూర్తి, సహాయ పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిబీ ప్రొఫెసర్ సోలమన్ రాజు, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఆంధ్రా యూనివర్సిటీబీ డాక్టర్ షిరిన్ రెహమాన్, అధ్యక్షుడు, చైతన్య స్రవంత్, విశాఖపట్నంబీ డాక్టర్ సన్యాసిరావు, అదనపు కమిషనర్ పబ్లిక్ హెల్త్, జివిఎంసిబీ మరియు మిస్టర్ సజల్ జైస్వాల్, డిప్యూటీ మేనేజర్ - సస్టైనబిలిటీ కియా ఇండియా. ప్యానల్ డిస్కషన్‌ను మోడరేట్ చేసిన ఐపీసీఏ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీమతి కౌశిక శరవణన్, ఐపీసీఏ యొక్క కీలకాంశంపై ఉద్ఘాటించారు.

పదవ రోజుకు చేరుకున్న అంగన్వాడీల ఆందోళన

విశాలాంధ్ర - రాంబిల్లి : రాంబిల్లి మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద మండల అంగన్వాడి కార్యకర్తలంతా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ చేస్తున్న ఆందో ళన గురువారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన ఇచ్చిన మాట ప్రకారం వారికి కనీస వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని,పిఎఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, మినీ సెంటర్ ను మెయిన్ సెంటర్లుగా మార్చాలని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని అప్పుడే మహిళా సాధికారత మాట నిలుపుకున్నట్లు అవుతుందన్నారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బద్ది మంగ, నూకరత్నం, సుజాత, సంతోషి, సావిత్రి, రమణమ్మ అంగన్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంకు సేవలు హర్షణీయం

విశాలాంధ్ర - కోటవురట్ల : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు ద్వారా అందిస్తున్న బ్యాంకింగ్ సేవలు హర్షినియ మని సంస్థ జోనల్ మేనేజర్ డి శ్రీనుబాబు అన్నారు. గురువారం చౌడువాడ గ్రామంలో ఉన్న ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు కార్యాలయంలో డెబిట్ కార్డు లాంచింగ్ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభతరం చేయాలని ఉద్దేశంతో డెబిట్ కార్డ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్డు ఉపయోగించి అన్ని బ్యాంకులలో నగదు పొందవచ్చు అన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్, షాపింగ్ మాల్ లో కూడా ఈ డెబిట్ కార్డు ఉపయోగించవచ్చు అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో సంస్థ ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఖాతాదారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు వారు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలు పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జి టి ఎం సిహెచ్. పవన్ కుమార్, స్వామి, సప్పారపు ప్రియాంక గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒప్పంద కాపీలను బయటపెట్టాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ భట్, వ్యూహాత్మకంగా కలిసేందుకు కాన్ఫరెన్స్ చాంబర్ కు ఆహ్వానించారు. స్టీల్ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష కార్మిక సంఘాలు వెళ్ళా కలిసి గా జిందాల్ కంపెనీతో జరిగిన ఒప్పంద కాపీలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. స్టీల్ ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ డి.ఆది నారాయణ చెబుతూ 80% ఇది కంపెనీకి నష్టమని రాబోవు కాలంలో ఇది ప్రైవేటీకరణకు తొలి మెట్టు అవుతుందని మీరే దీనికి గేటు తీసినట్లు అవుతుందని విశాఖ ఉక్కులో కార్పొరేట్ పెద్దలను ప్రవేశపెట్టిన అపకీర్తి మీరు మూట గట్టుకుంటారని తెలిపారు. దీనిని ఏమాత్రం సహించబోమని పేర్కొన్నారు. వెంటనే ఆ ఎంఓయూను బహిర్గతం చేయాలని మా యొక్క అఖిలపక్షాల డిమాండ్ అని తెలుపగా దానికి ఆయన మేము అన్ని కంపెనీలకు ఒకే ఎంఓయు ఫార్మేట్ ఇచ్చామని దాని ప్రకారమే చేస్తున్నామని, టాటాతో కూడా ఇటువంటి ఒప్పందమే చేసుకున్నామని, సెయిల్ కు కూడా ఇదే ఒప్పంద పత్రాలను పంపించామని దీని ప్రకారం అతి త్వరలో విశాఖ ఉక్కు మూడు నెలల్లో టర్న్ అరౌండ్ అవుతుందని, అన్న మాట ప్రకారం బి.ఎఫ్.త్రీని ఈనెల 30వ తారీఖున ప్రారంభించబోతున్నామని చెప్పారు. మీరందరూ సహకరించాలని కోరగా ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు ఆ యొక్క ఎంఓయూ కాపీలను బహిర్గతం చేసి దాని వలన కంపెనీకి నష్టం లేదని అనుకున్నప్పుడే ముందుకు సాగాలని అయినా అఖిలపక్ష కార్మిక సంఘాలుగా జిందాల్ కంపెనీని ఎప్పటి నుంచో విశాఖ ఉక్కు లో ప్రవేశ పెట్టొద్దని చెప్తున్నామని కానీ యాజమాన్యం ఏకపక్షంగా జిందాల్ కంపెనీని ప్లాంట్లోకి ఏ రూపేణానైనా ఆహ్వానించితే జరగబోవు పరిణామాలు తీవ్రతరంగా ఉంటాయని దాని మూలంగా ప్రైవేటీకరణకు తొలిమెట్టు తీసినట్టు అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కె.ఎస్.ఎన్ రావు, రామక్రిష్ణ, పాడి త్రినాథ రావు, చిత్రాడ సన్యాసిరావు, స్టీల్ అఖిల పక్ష కార్మికు సంగం ప్రతి నిధి పాల్గొన్నారు.